క్లుప్తంగా

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే


సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని జమీలాపేట, జియాపల్లి, రహీమ్‌ఖాన్‌గూడెం, అన్నంపట్ల, లక్ష్మీదేవిగూడెం గ్రామాల్లో హెచ్‌ఎండీఏ నిధులతో చేపట్టిన సీసీరోడ్ల పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ కుంటుపడిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, గృహ జ్యోతి పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోళి పింగళ్‌రెడ్డి, పోట్టోళ్ల శ్యామ్‌గౌడ్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, బస్వయ్య పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి


వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

అడ్డగూడూరు : వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ మనోహర్ , ఎంపీడీఓ శంకరయ్య, తహసీల్దార్ శేషగిరిరావు, ఇన్‌చార్జి మండల వైద్యాధికారి హేమంత్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి పాల్గొన్నారు.

పెద్ద చెరువు పరిశీలన

భువనగిరి : వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని భువనగిరి పెద్ద చెరువు వద్ద జరగనున్న నిమజ్జనం ఏర్పాట్లను మంగళవారం ఆర్డీవో కృష్ణారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ పరిశీలించారు. చెరువులో నిమజ్జనం సమయంలో ఏర్పాటు ట్రాఫిక్, వాహనాల పార్కింగ్ స్థలాల పై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, తహసీల్దార్ అంజిరెడ్డి, పట్టణ సీఐ రమేష్, ట్రాఫిక్ ఎస్సైలు మధుసూదన్, కృష్ణ ఉన్నారు.

మచ్చ చంద్రమౌళి గౌడ్ సేవలు మరువలేనివి

బొమ్మలరామారం : ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, చీకటి మామిడి మాజీ సర్పంచ్ మచ్చ చంద్రమౌళి గౌడ్ సేవలు మరువలేనివని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని చీకటి మామిడి గ్రామంలో మంగళవారం మచ్చ చంద్రమౌళి గౌడ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, సూదగాని హరిశంకర్ గౌడ్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌లు పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో మచ్చ చంద్రమౌళి సతీమణి శ్రీదేవి, మాజీ సర్పంచ్ మచ్చ వసంత శ్రీనివాస్, మచ్చ బలరామ్, మల్ల గౌడ్, మాజీ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శోభా చంద్రమౌళి, నాయకులు ఆంజనేయులు, రావుల బలరామ్, మచ్చ శ్రీనివాస్ గౌడ్, హరిశంకర్ గౌడ్, ఆంజనేయులు, తిరుమల్, భిక్షపతి గౌడ్, నాగరాజు గౌడ్, చంద్రమౌళి, రంగ రామా గౌడ్, మహేష్ పాల్గొన్నారు.

ఆరుట్ల రాంచంద్రారెడ్డికి నివాళి

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాకలో ఆరుట్ల రాంచంద్రారెడ్డి వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, ఆరుట్ల కుటుంబ సభ్యులు ఆరుట్ల సుశీలదేవి, శ్రీకాంత్‌రెడ్డి, మమత, కృష్ణ, పున్నబోయిన రవి, కొల్లూరి రాజయ్య, ఇమ్రాన్, ముత్యాలు పాల్గొన్నారు.

బిల్లులు ఇప్పించాలని వినతి


కలెక్టర్‌తో కాంట్రాక్టర్ కృష్ణ కుటుంబ సభ్యులు

భువనగిరిటౌన్: మండలంలోని హన్మాపురం , తాజ్‌పూర్ గ్రామాల్లో చేపట్టిన వివిధ రకాల అభివృద్ధి పనులకు సంబంధించిన రూ. 42లక్షల బిల్లులు ఇవ్వాలని కోరుతూ కాంట్రాక్టర్ నాగపురి కృష్ణ మంగళవారం కలెక్టర్ హనుమంతరావును కలిసి వినతిపత్రం అందజేశారు. బిల్లులు ఇప్పించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్ రావు


భువనగిరి : మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు


సంస్థాన్ నారాయణపురం: మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న సహస్ర వేదిక సేవా సమితి సభ్యులు

భువనగిరిటౌన్ : మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ న్నారు. మంగళవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. రామలింగం, అధికారులు, నాయకులు, సిబ్బ

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

భువనగిరి : పట్టణంలోని కెనరా బ్యాంకు వద్ద వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తునికల కోలతల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, క్లబ్ అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కోశాధికారి హనుమంతరావు, మాజీ అధ్యక్షులు రుషికేష్, జోన్ చైర్మన్ రమేష్, చందా మహేందర్ గుప్తా, రవికుమార్, మనోహర్, వెంకటేశ్వర్లు, వేణుమాదవ్, రాములు పాల్గొన్నారు.

ఆలేరు : ఆలేరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్ కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రావుల సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య,పసుపులేటి నరేంద్రస్వామి, రెడ్డిపల్లి సైదులు, జ్యోతుల పరమేశ్వర్,జిట్టబోయిన సైదులు, శంకర్‌రెడ్డి,మేఘరాజు, స్వర్ణలత, హేమలత, జ్ఞానప్రసూన, కవిత పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం

వలిగొండ : మట్టి గణపతి విగ్రహాలను పూజించి.. పర్యావరణ పరిక్షణకు కృషి చేయాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బెలిద నాగేశ్వర్ గుప్తా అన్నారు. మండల కేంద్రానికి చెందిన బాశెట్టి శ్రీధర్ శ్రీదేవి ల సౌజన్యంతో మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాశెట్టి కృష్ణమూర్తి జయమ్మ, బాశెట్టి ప్రణవనాద్, బాశెట్టి మంజునాద్, దోగిపర్తి సంతోష్, రమేష్, గజ్జెల అమరేందర్, శ్రీధర్, అహిశెట్టి సంతోష్,


చౌటుప్పల్ : మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

పోకల రమేష్, గౌరిశెట్టి రంజిత్, గుండా అరుణ్, చీకటిమల్ల హరిబాబు, రాజు, కుశకుమార్, కొండూరు భాస్కర్, బాల్ రాజు, అయిటిపాముల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యగిరి ఆలయంలో..

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి ఆలయంలో మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని తహసీల్దార్ లాల్ బహదూర్‌శాస్త్రి అన్నారు. మంగళవారం రామన్నపేటలో యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీటీ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, ఫౌండేషన్ అధ్యక్షుడు పాలెం వెంకటేష్,సభ్యులు మహేందర్‌కుమార్, హరినాథ్, ఉదయ్, కిరణ్, సాయి, రామచంద్ర, మాజీ ఎంపీటీసీ పున్న వెంక


ఆలేరు : మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

టేష్, కుమార్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పి. పావనికోటేశ్వరి , సిబ్బంది యాదగిరి, సూర్య, రజిత, వైష్ణవి, విజయ, లావణ్య, నాగరాణి, మోహరాజ్,నాగలక్ష్మి,గౌతమి, మౌనిక, అశ్విని, ఉమ, స్వప్న, అఖిల తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలోని టైగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, డీటీ భగత్, మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మిశ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్‌రెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంజాల సురేష్‌గౌడ్, బెండ ప్రవీణ్ పాల్గొన్నారు.

సహస్ర వేదిక సేవా సమితి ఆధ్వర్యంలో..

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో సహస్ర వేదిక సేవా సమితి ఆధ్వర్యంలో క్లోం


రామన్నపేట: మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ లాల్ బహదూర్‌శాస్త్రి

విజయ్‌రెడ్డి సహకారంతో శ్రీరామలింగేశ్వర దేవాలయం ఎదుట మంగళవారం మట్టి విగ్రహలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోగూరి శ్రవణ్‌కుమార్, కల్లెట్ల అరుణ్‌సాగర్, కార్తీక్, వెంకటేష్, యాదగిరి, యాదయ్య, ఉషాయ్య, రాజు, రమేష్, ఓంకార్, జగన్నాద్, శ్రీనివాస్, చిన్నరాజయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవ్వారి శ్రీనివాస్ ప్రసాద్, నీరజ సౌజన్యంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరందాస్ జగన్నాథ్, ఎండీ.అతహర్‌పాషా, మంగయ్య, శ్రీనివాస్‌చారి, కరుణాకర్, రమేష్, రాంరెడ్డి, వెంకటేశం, మురళి, చంద్రశేఖర్, భాస్కర్, నర్సింహ, రాజు, సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌వాడ గణేశ్ ఉత్సవాలకు 63ఏళ్ల చరిత్ర


హనుమాన్‌వాడలో గణేశ్ ఉత్సవాలకు ముస్తాబు చేసిన మండపం

భువనగిరిటౌన్ : పట్టణంలోని హనుమాన్ వాడలో 63ఏళ్లుగా గణపతి నవరాత్రోత్సవాలను నిర్వహిస్తున్నారు. హనుమాన్ వాడలో అత్యధికంగా కార్మికులు, కర్షకులు ఉంటారు. వీరంతా కలిసి 1962లో వాడకు చెందిన మధ్య తరగతి వ్యాపారి కొలుపుల మల్లేశం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం ఎదుట హనుమాన్ వ్యాయామశాల పేరుతో ఉత్సవాలను ప్రారంభించారు. మొదటి సంవత్సరం మూడు అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. నాటి నుంచి నేటి వరకు నిర్విరామంగా ప్రతి ఏటా గణేశ్ నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుతున్నారు.

శోభాయాత్ర ప్రత్యేకత..

మొదట తోపుడు బండి మీద గణపతి శోభాయాత్ర నిర్వహించగా.. ఇప్పుడు విద్యుత్ దీపాల అలంకరణలో భారీ వాహనంలో శోభాయాత్ర నిర్వహిస్తున్నారు. రామాయణ, మహాభారతంలోని పలు ఘట్టాలు ఉండే అంశాలపై నృత్యాలు, లంబాడీ, కోయ నృత్యాలు శోభాయాత్ర ఆకట్టుకుంటుంది. శోభాయాత్రను చూడడానికి భువనగిరి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మోత్కూరు : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వినాయక మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.జ్యోతి, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఎంపీడీవో డి.బాలాజి, ఎలక్ట్రికల్ ఏఈ ప్రభాకర్, ఇరిగేషన్ ఏఈ అఖిల్, ఆర్‌అండ్‌బి ఏఈ స్వామి, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, మెప్మా బీఎంసీ రమేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఆలేరు : వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆలేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యాలాద్రి తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గణపతి ఉత్సవాలు ముగిసే వరకు ప్రతి మండపం వద్ద రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాత్రి పది గంటల వరకు పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలను ముగించాలన్నారు. గణపతుల శోభయాత్ర కొనసాగే మార్గాల్లో ఎలాంటి ఇబ్బందు


మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్

లు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎస్‌ఐ వినయ్ ఉన్నారు.

నవరాత్రి ఉత్సవాలకు అనుమతి తీసుకోవాలి

ఆత్మకూరు(ఎం): గణపతి నవరాత్రి ఉత్సవాలకు అనుమతులు తీసుకోవాలని ఎస్‌హెచ్‌ఓ హనుమంతు అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాలు పలు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాలను, నిమజ్జనం చేసే చెరువులను పరిశీలించారు. గణేశ్ మండపాలను విద్యుత్ లైన్ల కింద, ట్రాన్స్‌ఫార్మర్‌లకు సమీపంలో ఏర్పాటు చేయొద్దన్నారు. ఆయన వెంట ఏఎస్‌ఐ సైదులు, హెడ్‌కానిస్టేబుల్ యాకూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి


బీబీనగర్ : గర్భిణికి పౌష్టికాహార కిట్ అందజేస్తున్న డీఎంహెచ్‌ఓ మనోహర్

భువనగిరిటౌన్ : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఆర్డీఓ కృష్ణా రెడ్డి అన్నారు. అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని రాంనగర్‌కు చెందిన గర్భిణి శరణ్య ఇంటికి వెళ్లి పౌష్టికాహార కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, ప్రేమలత, ఇందిరా, అంగన్‌వాడీ టీచర్ సరోజ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మసీదుగూడెం గ్రామానికి చెందిన గర్భిణి బక్క మాధవి ఇంటికి మంగళవారం చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పౌష్టికాహార కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలోఆర్‌ఐ సుధాకర్‌రావు, ఏఎస్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: అమ్మకు భరోసా కార్యక్రమాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌ఓ మనోహర్ అన్నారు. అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని భట్టుగూడెంలో గర్భిణుల ఇళ్లకు వెళ్లి న్యూట్రీషియన్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో మండల పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనికరెడ్డి, సిబ్బంది జోషన్, సరస్వతి, భాగ్యలక్ష్మి, ప్రభాకర్ పాల్గొన్నారు.

వలిగొండ : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీడీఓ జలంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వర్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అమ్మ భరోసా కార్యక్రమంలో భాగంగా సంగెం గ్రామానికి చెందిన గర్భిణి గంగవరపు భవాని ఇంటికి వెళ్లి ఆమెతో మాట్లాడి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వినాయక చవితి వేడుకలు

యాదగిరిగుట్ట: పట్టణంలోని శ్రీ గౌతమి ఉన్నత పాఠశాలలో మంగళవారం వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినాయకుడి రూపంలో కూర్చుని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల కరెస్పాండెంట్ మిర్యాల దుర్గాప్రసాద్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ట్రినిటీ స్కూల్‌లో మంగళవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వినాయకుని ఆకారంలో కూర్చొని ఆకట్టుకున్నారు. అనంతరం మట్టితో చేసిన వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, పాఠశాల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, అనూష, చందన, జ్యోతి, రత్న, భార్గవి, సింధు, శిరీష, అనసూయ, లావణ్య, మాలిక్, తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : వినాయకుడి ఆకృతిలో కూర్చున్న గౌతమి పాఠశాల విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం శాంతినికేతన్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు గణనాధుడి ఆకృతిలో కూర్చుని ఆకట్టుకున్నారు. అనంతరం వినాయకుడి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పార్వతీ, పరమేశ్వరులు, వినాయకుడు, సుబ్రమణ్యస్వామి వేషధారణలో చిన్నారులు అలరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎడ్ల తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు, యూనివర్సిటీ అడ్వైజర్, మాజీ ఐఏఎస్ అధికారి పూనం మాలకొండయ్య అన్నారు. మంగళవారం మండలంలోని దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీ పోటీలను నిర్వహించారు. గణపతి విగ్రహాలను అందం తయారుచేసిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్లు, డైరెక్టర్లు, ఆయా విభాగాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల తయారీ

తుర్కపల్లి : వినాయక చవితి నేపథ్యంలో మండలంలోని వాసాలమర్రి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మంగళవారం మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి శభాష్ అనిపించుకున్నారు. పర్యావరణానికి నష్టం కలుగకుండా ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు అందమైన మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు.

గుండాల : మండలంలోని అనంతారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించారు. అనంతరం మట్టి గణపతి విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మట్టి గణపతులనే పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రజనీకుమార్, ఉపాధ్యాయులు వేణు, రేణుక, లావణ్య, నాగమణి, నాంచారమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : వినాయక ఆకృతిలో కూర్చున్న శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పి. పావనికోటేశ్వరి , యాదగిరి, సూర్య, రజిత, వైష్ణవి, విజయ, లావణ్య, నాగరాణి, మోహరాజ్,నాగలక్ష్మి,గౌతమి తదితరలుఉ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలో సర్వేల్ జెడ్పీ పాఠశాల విద్యార్థులు మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.


తుర్కపల్లి : మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలతో విద్యార్థులు


ఆత్మకూరు(ఎం): మట్టితో తయారు చేసిన విగ్రహాలతో బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు


చౌటుప్పల్ : మట్టి గణపతికి పూజలు చేస్తున్న ట్రినిటీ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

తుర్కపల్లి: మండలంలోని రుస్తాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం ఎంపీడీఓ గీతారెడ్డి పరిశీలించారు. ఆమె వెంట ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్ ఉన్నారు.

ఆట వస్తువుల బహూకరణ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాలకు మంగళవారం మాజీ సర్పంచ్ అందెల హరీష్‌యాదవ్ ఆట వస్తువులను బహూకరించారు. కార్యక్రమంలో నాయకులు గూడూరు అంజిరెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, పత్తి బిక్షపతి, ప్యాట చంద్రశేఖర్, బింగి మహేశ్, బాలనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీగాయత్రి జూనియర్ కళాశాలలో మంగళవారం మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై సీఐ జి.మన్మధకుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై అజయ్‌భార్గవ్, ఏఎస్‌ఐ జానయ్య, డబ్ల్యూపీసీ మమత పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల కలిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ తేజమ్‌రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, కంబాలపల్లి రమేష్, పృథ్వీ, దశరథ, సోమన్న, సురేష్, వి.బి.జాన్, హేమలత, మహేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు విధానంపై అవగాహన

ఆలేరు: ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉపకార వేతనాల దరఖాస్తు విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బీడీ కార్మికుల ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ నిఖిల మాట్లాడుతూ బీడీ, మైనింగ్ రంగాల కార్మికుల పిల్లల విద్యభ్యాసానికి కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలను అందించనున్నట్లు తెలిపారు ఈనెల 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రావుల సత్యనారాయణరెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి మంగళవారం బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పోచంపల్లి అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు తడక వెంకటేశం, ప్రధానోపాధ్యాయుడు వై. కిష్టయ్య, ఉపాధ్యాయులు బ్రహ్మచారి, అనిత, పీడీ ఉపేందర్, వలందాస్ ప్రవీణ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

సంస్థాన్ నారాయణపురం : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్ అన్నారు.

సంక్షిప్త సమాచారం

మంగళవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో టీఎల్‌ఎం మేళాను నిర్వహించారు. ఉపాధ్యాయులు తయారు చేసిన భోధనాభ్యసన సామగ్రిని ఎంఈవో శ్రీనివాస్‌లుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమాంలో రమేష్, మంచాల దశరథ, పాలకూర్ల నర్సింహ పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేస్తే చర్యలు తప్పవు

భూదాన్‌పోచంపల్లి : ర్యాగింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్‌స్కూల్ జూనియర్ కళాశాల, దేశ్‌ముఖిలోని సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, రమేశ్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

సింగిల్ విండో సీఈఓగా వెంకటేశ్వర్లు

మోత్కూరు : మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం (సింగిల్‌విండో) సీఈఓగా ఎం.వెంకటేశ్వర్లు నియామకమయ్యారు. అడ్డగూడూరులో పని చేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన సీఈవో వరలక్ష్మి అడ్డగూడూరుకు బదిలీ అయ్యారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

రామన్నపేట : ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన రామన్నపేట ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఎస్ఆర్‌ఐ పిల్లారిశెట్టి వంశీధర్ మంగళవారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. అదేవిధంగా కళాశాల అభివృద్ధికి రూ. 20వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగదీష్, ప్రసూనాదేవి, వుపల్ల నర్సింహారావు, మాలె వెంకట్‌రెడ్డి, కిరణ్. అశోక్‌రెడ్డి, శ్రవన్, రాజేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

భువనగిరి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మండల స్థాయి అండర్-14,17 విభాగంలో బాలబాలికలకు ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ దశరథరెడ్డి, ప్రదానోపాధ్యాయులు రవికుమార్, పీడీలు రమణ, బాలకృష్ణ, రఘువీర్ సింగ్, ప్రతిభ, పీఈటీలు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. కార్యక్రమంలో మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు చిరుమర్తి యాదయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో మన్నె అగ్గిరాములు, ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్ పెంచి ఇవ్వాలి

యాదగిరిగుట్ట రూరల్ : ప్రభుత్వం చేయూత పింఛన్ పెంచి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని కాచారం గ్రామంలో పెన్షన్‌దారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్ఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, కందుల శంకర్, మండల ఇన్‌చార్ జానీ, లక్ష్మణ్, అశోక్ రెడ్డి, దేవయ్య, బాలయ్య, ఖలీల్, కృష్ణా, నర్సయ్య పాల్గొన్నారు.

తండ్రి అంత్యక్రియలకు జైలు నుంచి కుమారులు..

అడ్డగూడూరు: ఓ కేసులో శిక్షపడి జైలు జీవితం అనుభవిస్తున్న నిందితులలు తన తండ్రి అంత్యక్రియలకు పోలీస్ ఎస్కార్ట్‌తో హాజరయ్యారు. ఈ ఘటన అడ్డగూడూరు మండలంలోని అజింపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పండుగ పెద్ద పిచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన కుమారులు పండుగ శ్రీను, పండుగ లింగయ్య, పండుగ మల్లయ్యలు 2017లో గ్రామంలో జరిగిన అట్రాసిటీ కేసులో శిక్షపడి చర్లపల్లి జైల్లో ఖైదీలుగా గడుపుతున్నారు. అంత్యక్రియల నిమిత్తం పోలీస్ ఎస్కార్ట్‌తో హాజరయ్యారు. జైలు జీవితం అనుభవిస్తుండడంతో చిన్న కుమారుడి కొడుకు శివతో పెద్ద పిచ్చయ్యకు తల కొరివి పెట్టించారు.